క్లుప్తంగా

నేడు మాల ప్రజాసంఘాల జేఏసీ మహాధర్నా

కాచిగూడ: మాల ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 8న గురువారం ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, మాల సంఘాల జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మాల సామాజికభవన్‌కు స్థలం, నిధులను కేటాయించి భవననిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రెండో విడత దళిత బంధులో మాల, అనుబంధ కులాలకు 50 శాతం కేటాయించాలన్నారు. మాలలను విస్మరిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాలలు పనిచేస్తారని హెచ్చరించారు.

మౌలిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు


స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: మౌలిక సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని బాగ్‌అంబర్‌పేట్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని బతుకమ్మ కుంటలో గత ఐదురోజులుగా డ్రైనేజీ సమస్య ఇబ్బందిగా మారిందని స్థానికులు ఫిర్యాదుతో కార్పొరేటర్ జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక బీజేపీనేతలు, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించండి


స్థానికులతో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్

కాచిగూడ: ప్రజలు తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ అన్నారు. బుధవారం చెప్పల్‌బజార్, మీ సేవా లేన్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ నీటి సమస్యను జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కాచిగూడలోని నీటి ఎద్దడి ఉన్న పలు ప్రాంతాల్లో జలమండలి అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జలమండలి ఏఈ భావన, మాధవ్, బీజేపీనేతలు కృష్ణకుమార్, ప్రతిభ, భీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, సూరి, ఆర్.సంతోష్, సుగుణ, లావణ్య తదితరులున్నారు.

పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్‌రావు

చిక్కడపల్లి: ప్రోగ్రాసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ రచించిన 'అందానికి ఆరోగ్యానికి స్త్రీల వ్యాయామాలు' పుస్తకాన్ని బుధవారం మహారాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. అసోసియేషన్ సభ్యులు, డాక్టర్ స్వరూపవాణి, విశ్వైక తదితరులున్నారు.

క్విజ్ పోటీలపై అవగాహన

హిమాయత్‌నగర్: రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో అందరూ పాల్గొనాలని ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డివిజనలోని పలు స్కూల్స్‌ను సందర్శించిన ఆమె విద్యార్థులతో సమేకమయ్యారు. క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌లను ఆమె విద్యార్థులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం విజయరెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 18వ తేదీన ఆన్‌లైన్ వేదికగా జరిగే క్విజ్ పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులందరూ అర్హులన్నారు. ఆన్‌లైన్‌లో ఏవిధంగా పాల్గొనాలని, ప్రశ్నలకు జవాబులను ఏరకంగా సబ్‌మిట్ చేయాలి, రిజిస్ట్రేషన్ తదితర అన్ని విషయాలను ఆమె విద్యార్థులకు వివరించారు.

ఐఎస్‌సదన్ అభివృద్ధికి కృషి

సైదాబాద్: ప్రణాళికాబద్ధంగా ఐఎస్ సదన్ డివిజన్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, విద్యా మండలి డిప్యూటీ ఈఓ

కవాడిగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి, ఐఓఎస్ శ్రీనివాస్‌రావులతో కలిసి భోలక్‌పూర్ రంగానగర్ బొంతల బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత 100 శాతం పెరిగిందన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహ, సీనియర్ నాయకుడు బంగి నవీన్, డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకుడు రహీం, యువజన విభాగం నగర నాయకుడు రవీందర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, బీసీసెల్ అధ్యక్షులు ఉమాకాంత్, మైనార్టీ కమిటీ అధ్యక్షులు ముక్బుల్, ఎస్సీసెల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, కృష్ణ తదితరులున్నారు.

బడీడు పిల్లలను బడికి పంపాలి : ఎమ్మెల్యే

కవాడిగూడ: బడీడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. దీనికోసం పాఠశాలల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక బాధ్యత వహించాలన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముషీరాబాద్ మండల విద్యాశాఖ డిప్యూటీ ఈఓ చిరంజీవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. డిప్యూటీ డీఈఓ చిరంజీవి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దేవదాస్, ఉపాధ్యాయులు సౌందర్యవతి, వసంత, స్వప్న, వంశీ, బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌యాదవ్, సాయికృష్ణ, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రాంచందర్, రాజేష్, రవియాదవ్, శ్రీధర్‌రెడ్డి, మాధవి తదితరులున్నారు.


బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

ముషీరాబాద్ బీజేపీ ఎస్సీమోర్చా కన్వీనర్‌గా పరశురాం


నియామకపత్రాన్ని అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎస్సీమోర్చా కన్వీనర్‌గా కవాడిగూడకు చెందిన పరశురాం నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రకటించి బుధవారం దోమలగూడ గగన్‌మహల్‌లో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వివరించాలన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ నాయకులు వెంకటేష్, పరిమళ్‌కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రిశ్రీనివాస్‌యాదవ్, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం, డివిజన్ బీజేపీ అధ్యక్షులు మహేందర్‌బాబు, నగర నాయకులు ఎ.వినయ్‌కుమార్, ఆంజనేయులు, దిలీప్‌యాదవ్, వాసునేత, రమేష్ తదితరులున్నారు.

ప్రజల అవసరాలకనుగుణంగా అభివృద్ధి పనులు


డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ లావణ్య

అంబర్‌పేట: ప్రజల అవసరాలకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ కమలానగర్‌లో రూ.13.60 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. పాదయాత్రతో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జలమండలి అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక ప్రగతి


మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్లు

చిక్కడపల్లి: స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రోత్సాహాన్ని వినియోగించుకుని మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకుని ఆర్థిక ప్రగతిని సాధించాలని బీజేపీ రాజ్యసభ ఎంపీ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. గాంధీనగర్ డివిజన్ త్యాగరాయగానసభలోని మిని ఆడిటోరియంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. లక్ష్మణ్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలతో తమ పార్టీ ఎల్లప్పుడూ.. ముందుంటుందన్నారు. బీజేపీ నగర నాయకులు ఎ.వినయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, సీనియర్ బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమళ్‌కుమార్, మహిళ నాయకులు తులసి, సంధ్యారాణి, స్వప్న, పూర్ణ, నిర్వాహకులు జయంత్‌సింఘ్, కార్యదర్శి మధు, కోశాధికారి ప్రకాష్, ప్రాజెక్ట్ చైర్మన్ గణేష్ పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదం


గాయనీమణులను సన్మానిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి: సంగీతం మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని ప్రముఖ గాయకుడు, ఎస్‌బీఐ రిటైర్డ్ అధికారి సీహెచ్ త్రినాథరావు అన్నారు. జీపీ ఆర్ట్స్ , కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి త్యాగరాయగానసభలో నిర్వహించిన సినీసంగీత విభావరిని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సినీసంగీత విభావరిలో గాయనీగాయకులు పాల్గొని పాడారు. జంట గాయనీమణులు రామలక్ష్మి, శశిరేఖలకు బిరుదు ప్రదానం చేసి సత్కరించారు. కళాపోషకులు ఎల్‌పీ.రావు, ప్రముఖులు జీవీ రావు, కృష్ణమూర్తి, శ్రీనివాసనాయుడు, బాపిరాజు, గంట శైలజ, మల్లికార్జున్, వేణుగోపాలచారి, రామకృష్ణ, సుబ్బిరెడ్డి, మారుతీరామ్, అంజయ్యగుప్తా, శంకరయ్య తదితరులున్నారు.

రేషన్ దుకాణంలో ఆకస్మిక తనిఖీలు



చిలకలగూడ: సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు రేషన్ దుకాణాల్లో బుధవారం డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు, తూకం, పనివేళలు తదితర అంశాలపై ఆరా తీశారు. రేషన్ డీలర్లు, వినియోగదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రేషన్ డీలర్ల సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా ఉన్న పద్మారావుగౌడ్, డీలర్ల సమ్మె విషయంలో మంత్రి గంగుల కమలాకర్‌తో చర్చించి సమ్మె విరమించేందుకు కృషి చేశారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులుతో చర్చించి రేషన్ డీలర్లతో పాటు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పద్మారావుగౌడ్ అన్నారు. వినియోగారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డీలర్లు సంయమనంతో వ్యవహరించాలన్నారు.

నిస్వార్థంగా సేవలందించాలి

కాచిగూడ: ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవలందించాలని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్‌తో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో గత 35 ఏళ్లుగా విస్తృత సేవలందించిన గోపిశెట్టి ప్రమోద్‌ను బుధవారం నారాయణగూడలో అభినందించి ఘనంగా సత్కరించారు. పేదల అభ్యున్నతికి లయన్స్‌క్లబ్ ద్వారా అందిస్తున్న నిస్వార్థ సేవలను ఆయన కొనియాడారు. విద్య, వైద్యం, యూత్, స్పోర్ట్స్, కమ్యూనిటీ తదితర రంగాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ కార్యదర్శి లయన్ రవీందర్‌రావు, అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కోశాధికారి శ్రవణ్‌కుమార్ తదితరులున్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కాచిగూడ: అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వేహెడ్ కానిస్టేబుల్ వీఎల్.చారి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన వెడ్ల తులసిరెడ్డి కుమారుడు వెడ్ల శ్రీనివాస్‌రెడ్డి (58) పని కోసం నగరానికి వలస వచ్చాడు. విద్యానగర్ రైల్వే స్టేషన్‌లో ఫ్లాట్‌పారంపై అనారోగ్యంతో చనిపోయాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైళ్లలో దోపిడీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్..

కాచిగూడ: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కర్నూల్ జిల్లా డోన్, వైఎస్‌నగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు ఎరుకల ఎల్ల కృష్ణ (26) రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతుండటంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసులు తెలిపారు.

రేపు 'చలో ఉస్మానియా'

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 9న చలో ఉస్మానియా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పరుశురామ్, కన్వీనర్ డాక్టర్ ధర్మతేజ తెలిపారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ దృష్టికి తమ సమస్యను తీసుకు వెళ్లేందుకు దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 9న ఓయూ ఆర్ట్స్ కాలేజీలో జరిగే రాష్ట్ర మహాసదస్సుకు సుప్రీం కోర్టు రిటైర్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సదస్సుకు రాష్ట్రంలోని 12 వర్సిటీలకు చెందిన 1300 మంది అధ్యాపకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డా.వేల్పుల కుమార్, డా.వెంకటేశ్వర్లు, డా.ప్రేమయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

హిమాయత్‌నగర్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకరరాజు పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఓ కార్లషోరూంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. సిగ్నలింగ్, ఫ్రీలెఫ్ట్, జీబ్రాక్రాసింగ్, హెల్మెట్ తదితర అంశాలపై ఏసీపీ శంకరరాజు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న కారణంగా ఎందరో ప్రమాదానికి గురవుతున్నారన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయించాలి


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. బుధవారం నల్లకుంట డివిజన్ ఇందిరానగర్ మదర్‌డైరీ లైన్‌లో రూ. 65 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ అమృతతో కలిసి ఎమ్మెల్యే కాలేరు శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందిరానగర్ ప్రజల విజ్ఞప్తి మేరకు మదర్‌డైరీ లైన్ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ. 80 లక్షలు మంజూరు చేయించినట్టు తెలిపారు. మొదటి విడతలో రూ.15 లక్షలతో సీవరేజీ పైపులైన్ పనులు పూర్తి చేయించామన్నారు. ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. రాజకీయాలకు అతీతంగా కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లకు సమాన ప్రాధాన్యతనిస్తూ.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే బస్తీలు, కాలనీల్లో పార్కుల సుందరీకరణ పనులు, సీవరేజీ, డ్రైనేజీ పైపులైన్‌ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయించామన్నారు. స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులు దివాకర్‌రావు, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, శర్మ, రాజు, దిలీప్, శోభ, స్వరూపరాణి, అశోక్‌జైన్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎంసీఏ ఫౌండర్స్ డే వేడుకలు



వైఎంసీఏలో పలువురిని సత్కరిస్తున్న డాక్టర్ జోనతన్ ధర్మరాజు

కాచిగూడ: నారాయణగూడలోని వైఎంసీఏ గ్రౌండ్స్‌లో వైఎంసీఏ 179వ ఫౌండర్స్‌డే సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జోనతన్ ధర్మరాజు అధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి ప్రిస్టీలీ గైస్ స్వాగత ఉపన్యాసం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. 1844లో సర్ జార్జ్ విలియమ్స్ వైఎంసీఏను ప్రారంభించారని అప్పటి నుంచి నేటి వరకు శాఖోపశాఖలుగా విస్తరించి ప్రపంచ వ్యాప్తంగా కులమతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ.. వైఎంసీఏకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రముఖులను అభినందించి సత్కరించారు. పాస్టర్ మిచేల్ కోలా, వినయస్వరూప్, డాక్టర్ ప్రొఫెసర్ రాజేశ్వర్ సాలమన్, ప్రిస్టీలీ గైస్, రమేష్, భవాని తదితరులున్నారు.

రేపు ఆర్‌బీవీఆర్‌ఆర్ ఉమెన్స్ కళాశాల స్నాతకోత్సవం



కళాశాల సెక్రటరీ ప్రొఫెసర్ సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అచ్యుతదేవి

కాచిగూడ: రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 12వ స్నాతకోత్సవ వేడుకలను ఈ నెల 9న నారాయణగూడలోని కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అచ్యుతదేవి తెలిపారు. బుధవారం నారాయణగూడలోని కళాశాలలో స్నాతకోత్సవ వేడుకల ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేసి ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి.రవీందర్ ముఖ్యఅతిథిగా ఓయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.రాములు పాల్గొంటారని తెలిపారు. కళాశాల ఎగ్జామినేషన్ కంట్రోలర్ కె.స్వప్న, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కవిత, డాక్టర్ సుచిత్ర, డాక్టర్ బిందూ, డాక్టర్ జీలం చటర్జీ, పావని తదితరులున్నారు.

బీసీ బంధును వెంటనే ప్రకటించాలి


బీజేపీ ఓబీసీ మోర్చా సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌యాదవ్

కాచిగూడ: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే బీసీ బంధును ప్రకటించి బీసీలను ఆదుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ కోరారు. బుధవారం కాచిగూడ నింబోలిఅడ్డలో బీసీబంధును ప్రకటించాలని కోరుతూ బీసీలతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేద బీసీ కుటుంబానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ బంధును ప్రకటించకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ మహాసభ నేతలు మెట్టు ముత్యాలరావు, భూషణ్ భాస్కర్, తుంగబాబు, రాజేందర్ సాహు, అలీం, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి..

కాచిగూడ: తెలంగాణలో బీసీలను విస్మరించిన బీఆర్ఎస్‌కి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పనున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం కాచిగూడలోని మహేంద్రగార్డెన్స్‌లో వినోద్‌యాదవ్ అధ్యక్షతన ఓబీసీ మోర్చా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ.. మోసం చేస్తుందని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ పార్టీకి బీసీలు గుర్తుకు వస్తారని ఆరోపించారు. ఆరేళ్ల క్రితం రూ.5 లక్షలకు పైగా బీసీలు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఇప్పటి వరకు వంద మందికి కూడా రుణాలు అందించలేదన్నారు. సీఎం కేసీఆర్‌కు ఇచ్చిన హామీ మేరకు బీసీబంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బీసీలకు లక్ష రూపాయల పథకం కేవలం 6 వృత్తి కులాలకే కాకుండా బీసీలందరికీ వర్తించేలా చూడాలన్నారు. ఉన్నత విద్యకోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం సాయం అందించాలని కోరారు. ఓబీసీ మోర్చా ప్రతినిధులు రమేష్, ప్రణయ్‌సింగ్, వెంకటస్వామి, ఎంబీకిషోర్‌కుమార్, దశరథ లక్ష్మి తదితరులున్నారు.

రోడ్డు నిర్మాణంలో జాప్యంపై కార్పొరేటర్ ఆందోళన

- ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన
- హిమాయత్‌నగర్ మినర్వా వద్ద ఉద్రిక్తత, ట్రాఫిక్ అంతరాయం

హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్‌లోని మినర్వా కాఫీ హోటల్ నుంచి హైదర్‌గూడ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్న జీహెచ్ఎంసీ తీరుపై కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఈఈ, డీఈ, ఏఈల పనితీరును వ్యతిరేకిస్తూ బుధవారం ఆమె ప్రధాన రహదారిపై బైఠాయించారు. అంతకముందు నిర్మాణ దశలో నిలిచిపోయిన రోడ్డుపై కార్యకర్తలతో ధర్నా నిర్వహించిన కార్పొరేటర్ ఈఈ పేర్రాజు, ఏఈ సబితలు రావాల్సిందేనంటూ పట్టుబట్టారు. వారు ఎంతకీ రాకపోవడంతో ప్రధాన రహదారిపై బైఠాయించి జీహెచ్ఎంసీ ఉన్నత అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో 20 నిమిషాల పాటు హిమాయత్‌నగర్ వై జంక్షన్ నుంచి లిబర్టీ వైపు వెళ్లే వాహనాలు వై జంక్షన్ వద్ద నిలిచిపోయాయి. దీంతో నారాయణగూడ పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని, ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. 20 నిమిషాల పాటు హిమాయత్‌నగర్ వైజంక్షన్ నుంచి నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వరకు వాహనాలు బారులుతీరి ఎండలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండున్నర్ర నెలలుగా రోడ్డు నిర్మాణం విషయంలో జీహెచ్ఎంసీ జాప్యం ప్రదర్శిస్తున్న తీరు ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లాలనే ఆలోచనతోనే ప్రధాన రహదారిపై బైటాయించినట్లు కార్పొరేటర్ మహాలక్ష్మిగౌడ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, సందీప్, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి

లిబర్టీ: తెలంగాణ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు డి.కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇబ్బందుకు గురవుతున్నారన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 2021–22వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఇతర కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని పేచీ పెడుతున్నాయన్నారు.